RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 71 ISSUE NO : 71 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం, సెప్టెంబర్,3,2025 Wednesday, September,3, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## మోడీ, జిన్‌పింగ్, పుతిన్‌ల భేటీ

### వీడియో షారే చేసిన కాలిఫోర్నియా గవర్నర్

శాన్‌ఫ్రాన్సిస్కో, :భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటించడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌లతో భేటీ కావడం ఆసక్తి రేకెత్తించాయి. ఈ ముగ్గురు అధినేతలు కలిసి ఉన్న వీడియోను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ఎక్స్‌లో పోస్టు చేసి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కౌంటర్ ఇచ్చారు.

- భారత్‌లో తయారైన చిప్ ప్రపంచంలో పెను మార్పులు తెస్తుందన్న ప్రధాని
- సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా అడుగుపెట్టినా మమ్మల్ని ఎవరూ ఆపలేరని వ్యాఖ్య
- 21వ శతాబ్దంలో సెమీకండక్టర్లే అసలైన శక్తి అని పేర్కొన్న మోదీ
- భారత్‌పై ప్రపంచానికి విశ్వాసం పెరిగిందని వెల్లడి
- భవిష్యత్తులో మన నినాదం 'డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా' అన్న ప్రధాని



## భారత్‌లో తయారైన అతి చిన్న చిప్.. ప్రపంచంలో అతిపెద్ద మార్పు తేవడం ఖాయం

ఢిల్లీ,: భారత్‌లో తయారైన అతి చిన్న చిప్ ప్రపంచంలో అతిపెద్ద మార్పును తీసుకువచ్చే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యం గా ప్రవేశించినప్పటికీ, ప్రస్తుతం భారతదేశ పురోగతిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'ఇండియా సెమీకాన్ 2025' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "భారత్‌లో తయారైన చిన్న చిప్ ప్రపంచ గతిని మార్చేస్తుంది. మనం ఈ రంగంలోకి ఆలస్యంగా వచ్చినా, ఇప్పుడు మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని అన్నారు. 20వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను పెట్రోలియం నడిపిస్తే, 21వ శతాబ్దపు భవిష్యత్తును సెమీకండక్టర్లే నిర్దేశిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు చమురు బావుల నుంచి ఎంత పెట్రోల్ తీశారన్న దానిపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండేది.



## క్వాడ్ సమావేశానికి.. దూరంగా ట్రంప్

న్యూఢిల్లీ,: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సంవత్సరం చివరలో భారతదేశంలో జరగాల్సిన క్వాడ్ సదస్సుకు హాజరు కావడం లేదని ది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గత కొన్ని నెలలుగా ట్రంప్‌నకు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య సంబంధాలు క్షీణించాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రంప్ 2025లో భారత పర్యటనకు వెళ్తానని చెప్పినప్పటికీ.. తాజాగా వాటిని విరమించుకున్నారని పేర్కొంది. అయితే రెండు దేశాల నుంచి ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒక్క రోజు తర్వాతనే క్వాడ్ విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిచారు.



## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది.



## బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

### పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన..

హైదరాబాద్,తెలంగాణ దిశ: బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించిం ది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది.



### ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,తెలంగాణ దిశ: కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ వాదించారు.



## ఉత్తరాదిలో వర్ష బీభత్సం

- మళ్లీ పెరిగిన వరదలు
- పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం
- ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు

న్యూఢిల్లీ, : ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. ఢిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమం గా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు.





## వామనరావు దంపతుల హత్య పై కేసు నమోదు చేసిన సీబీఐ

### -నిందితులుగా ముగ్గురి పేర్లు

మంథని,తెలంగాణ దిశ : పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన న్యాయవాదులు గట్టు వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 120బీ, 341, 302, 34 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదుచేసింది. నిందితులుగా వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను చేర్చింది. 2021, ఫిబ్రవరి 17న పెద్దపల్లి సమీపంలో వామనరావు దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ వామన్‌రావు తండ్రి గట్టు కిషన్‌రావు సుప్రీం కోర్టులో పిషన్ దాఖలు చేశారు. గత నెల 12న పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించి న అత్యున్నత న్యాయస్థానం.. కేసునుసీబీఐకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసు నమోదుచేసింది. ఈ హత్య కేసులో కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. అయితే ఈ కేసు దర్యాప్తును చేపట్టి తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఆదేశించింది. దీంతో ఇప్పటికే రామగిరి పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను అదే సెక్షన్ల కింద మంథని మండలం గుంజపడుగుకు చెందిన వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్‌లపై రీరిజష్టర్ చేసి విచారణ చేపడుతున్నాం' అని సీబీఐ పేర్కొంది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్స్‌పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు.

# హిందువుల పండుగల్లో...నేను సైతం....





**- ఆదర్శంగా నిలుస్తున్న షేక్ అబ్దుల్ రహీమ్**
**- మానవత్వమే అసలైన మతం**
**- ఐక్యతే భారతీయ సంస్కృతికి ప్రాణం**

**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :**షేక్ అబ్దుల్ రహీమ్... కాప్రాలోపరిచయం అవసరం లేని పేరు. వృత్తి ఫ్లెక్సీ ప్రింటింగ్... రాజకీయంగా బిఆర్ఎస్ లో చురుకైన పాత్ర. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా... అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో తనదైన శైలిలో పని చేసుకుంటూ వెళ్లడం...., అన్ని హిందూ పండుగలో నేను సైతం అంటూ పాలుపంచుకునే షేక్ అబ్దుల్ రహీమ్ కు సర్వత్ర ప్రశంసలు అందుతున్నాయి. గణేష్ ఉత్సవాలు ప్రారంభమై వారం రోజులవుతుంది. ప్రతిరోజు ఒక హిందువు కంటే చురుకుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడం ఆయన ప్రత్యేకత. మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా షేక్ అబ్దుల్ రహీమ్ అన్నిహిందూ పండుగలలో చురుకుగా పాల్గొంటూ అందరి ప్రశంసలు పొందుతున్నాడు. భారతదేశంలో చాలా మంది ముస్లింలు హిందూ పండుగలను జరుపు కోవడం, వాటిలో పాల్గొనడం సహజమే. ఇది సాధారణ మతపరమైన సహనం, సాంస్కృతిక సమైక్యతను ప్రతిబింబిస్తుంది. "మతాలు వేరు కావొచ్చు, కానీ పండుగల ఆనందం అందరిదీ" అనే భావనతో అతను పాల్గొనడం చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తారు. ఒక్క వినాయక చవితి వేడుకలలోనే కాదు... ఉగాది, శ్రీరామనవమి, హెూలీ, బోనాలు, వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి వంటి అన్నీ పండుగలలో తన హిందూ స్నేహితులతో కలసి ఉత్సాహంగా పాల్గొంటాడాయన. వినాయక మండపాలలో వాలంటీర్‌గా పనిచే యడం, బోనాల జాతరలో ఊరేగింపులో నడవడం, దీపావళి సందర్భంగా దీపాలు వెలిగించడం, సంక్రాంతి రోజున పతంగులు ఎగరవేయడం వంటి కార్యక్రమాలతో అందరితో కలిసి ఆనందాన్ని పంచుకుంటున్నాడు. ముస్లింలందరూ హిందూ పండుగలలో పాల్గొనక పోయినప్పటికీ, భారతీయ సమాజం విభిన్న సంస్కృతి, మత సమైక్యతలో ఇది ఒక ముఖ్యమైన భాగంగా నిలుస్తుంది. ఈ పండుగలలో హిందువుల, ముస్లింల మధ్య భాగస్వామ్యం, స్నేహాన్ని, పరస్పర అవగాహనను ప్రోత్సహిస్తుందన్నారు. అన్నదమ్ముల్లా ఐక్యతకు అద్దం పట్టే విధంగా ఉందన్నారు. ఒక ముస్లిం హిందూ పండుగలలో చురుకుగా పాల్గొని కథ సామరస్యానికి దోహదం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఘనంగా ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు






**వాచ్ బి కాలనీ, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్ పేట్ హెచ్ బి కాలనీ నాలుగవ డివిజన్ మౌలాలి హౌసింగ్ బోర్డు ఫేస్ వన్ ప్లే గ్రౌండ్ లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో అభిమానులు భారీ ఎత్తున పాల్గొని రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయల సేవాసమితి నిర్మాణం చేసిన తర్వాత మొదటగా చిరంజీవి ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం వేడుకలు సందర్భంగా ఈ బ్లడ్ క్యాంప్ నిర్వహించామని, ఈ క్యాంపులో మెగాస్టార్ అభిమానులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేస్తున్నారని చెప్పారు గతంలో చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా బ్లడ్ క్యాంపు నిర్వహిస్తే 750 యూనిట్ల రక్తం సేకరించామని తెలిపారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా బ్లడ్ క్యాంప్ లో భారీ ఎత్తున అభిమానులు కదిలి వచ్చి బ్లడ్ డొనేషన్ ఇస్తున్నారని, వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయల సేవాసమితి ప్రధానంగా ఆర్థిక స్తోమత లేని పేదరికంలో ఉన్న పిల్లలకు వారి చదువుల కోసం సాయం చేస్తామన్నారు. విద్య, వైద్య సహాయాలు ఈ సేవాసమితి ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సేవా సమితి నిర్మాణం చేయడానికి పెద్దలు మాకు ఎంతో వెన్నంటిగా ఉండి నడిపిస్తున్నారని ఇంకా భవిష్యత్తులో ఎన్నో సేవా కార్యక్రమాల నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయల సేవా సమితి, దేవరకొండ బ్రదర్స్, ఎల్ కె నాయుడు, అమర్ బాబు, కొల్లు నరేష్ నాయుడు, విక్టర్ బాబు, శేషు, నవీన్, శివ ప్రసాద్, విశ్వనాథ్ , రాధ,రాంబాబు, శ్రీధర్, కమిటీ సభ్యులు, మెగా అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు, వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి భావంతో పాటు ప్రజా నాయకులుగా రాణించాలి

**టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ**





**కొల్లాపూర్, సెప్టెంబర్ 02 ,(తెలంగాణ దిశ) :**సాంప్రదాయబద్ధంగా గణేష్ చతుర్థి ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీశ్రీ గంగా భవాని అసోసియేషన్ 30వ వార్షికోత్సవాన్ని కొనసాగించడం ప్రశంసనీయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో శ్రీ శ్రీ గంగా భవాని యూత్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవాన్ని సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రయ్య తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి కార్యదర్శి బచ్చల కూర కుర్మయ్య ఉపాధ్యక్షులు ఎస్పీ మల్లికార్జున సాగర్ కారంగి గోవిందు స్వాములు సిపి నాయుడు రమణ భాను ప్రకాష్ కేశవులు శివ మల్లేష్ తరుణ్ సురేందర్ రాము సీనియర్ రిపోర్టర్ గద్దె వెంకట రాములు తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ శ్రీ గంగా భవాని కమిటీ సభ్యులు ఉరి హరికృష్ణ తో పాటు సభ్యులు కలిసి టిడబ్ల్యూజెఎఫ్ నాయకులకు విలేకరులకు శాలువాలతో సత్కరించారు. అనంతరం తాటికొండ కృష్ణ మాట్లాడుతూ శ్రీశ్రీ గంగాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30వ గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాలను గత ఏడు రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తి భావం పెంపొందిస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ గంగాభవాని యూత్ అసోసియేషన్ నిర్వాహకులు గాజుల ఆంజనేయులు, పిట్టల ఖాదర్, జింకల శివ రమణ ముని, రవి విశ్వనాథ్, పిట్టల రమేష్, పిట్టల సురేష్, ప్రకాష్ పిట్టల శివ, విశాల్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**గుండ్ల పోచంపల్లి, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :**ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద బిషిపక శుష్మితకు మంజూరైన చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఏ–బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, కండ్లకోయ మాజీ సర్పంచ్ కందాడి నరేందర్, గౌడవెల్లి మాజీ సర్పంచ్ గరిశెల సురేందర్, 7వార్డు మాజీ కౌన్సిలర్ మారేపల్లి సుధాకర్ రాజకుమారి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ గరిశెల సురేందర్, రాజేందర్, యాదగిరి, అబ్రార్ ఖాన్, కుమార్, బాపురెడ్డి, అర్కలగూడ మాజీ కౌన్సిలర్ లక్కారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాసురేగాడి పెద్దలు పెంటారెడ్డి రాయపురెడ్డి, యాదగిరి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ టి. శిల్ప కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్, రాజేందర్, కుండా భానుచందర్, రామస్వామి, కిష్టయ్య, వజ్రమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడాలి

## - పార్టీ శ్రేణులకు ఎంపీ ఈటెల పిలుపు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :**ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సూచించారు. మంగళవారం బిజెపి నిజాంపేట కార్పొరేషన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్ లు ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవటం, పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. అనునిత్యం ప్రజలలో ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. క్రమశిక్షణ రాహిత్యంగా ఎవరు ప్రవర్తించిన చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో, విశ్వసించి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని మనకు అందించారని, ప్రజలకు అండగా ఉంటూ కేంద్రం నుండి సహాయక సహకారాలు కోసం అనునిత్యం ప్రయత్నిస్తానని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, గ్రేవి యార్డ్స్ వంటి అనేక సమస్యలతో వచ్చిన వారికి ఎంపీ నిధుల నుండి సహాయం చేస్తున్నామని ప్రజలకు ,పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని పార్టీలో ఎవరైనా క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అలాగే స్థానిక అధ్యక్షులుగా పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోవాలని,పార్టీ అభివృద్ధికి ఆటంకాలు కలిగించే ఎవరిని కూడా ఉపేక్షించబోనని, సమిష్టి కృషితోనే సత్ఫలితాలు లభిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ పార్టీ క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం గురించి అమూల్యమైన సూచనలు అందజేసినందుకు స్థానిక అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, నరేంద్ర చౌదరి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు స్వయం స్వయం సహాయక బృందాలలో చేరితే ఉపాధి

## - జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :**పాజిటివ్ గా ఆలోచిస్తూ ఎన్ని కష్టాలనైనా నవ్వుతూ అధిగమించి ఉన్నంతలో తృప్తిగా ఉండాలని అక్షయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న మహిళలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనో చౌదరి సూచించారు మంగళవారం కూకట్ పల్లి ఎల్లమ్మ బండలోని అక్షయ ఫౌండేషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి వాటిల్లో శిక్షణ పొందుతున్న మహిళలు శిక్షణలో నైపుణ్యం పొందాలని సూచించారు. తద్వారా ఉపాధి కల్పించుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన మార్గ నిర్దేశాన్ని సహాయ సహకారాలను తప్పకుండా అందిస్తామని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందుతున్న మహిళలందరూ స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి సంఘాలలో చేరితే మెప్మా ద్వారా మీకు ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు సంఘాలుగా ఏర్పడితే భవిష్యత్తులో విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే అవకాశాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతే కాకుండా ఈ శిక్షణ కేంద్రానికి అవసరమైన ముడి సరుకు, పరికరాల కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం బాచుపల్లి లోని జెడ్ పి స్కూలు, ఎంపీ స్కూలు పక్కనే పెద్ద పెద్ద బండరాళ్లతో ఉన్న స్థలాన్ని పరిశీలించి అవన్నీ తొలగించి లెవలింగ్ చేయించడానికి ప్రహరీ నిర్మించడానికి ఎంత ఖర్చవుతుందో అంచనా ప్రతిపాదనలను పంపాలని ఈడబ్ల్యూఐడిసి ఈఈ రామ్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా పాఠశాలలకు అవసరమైన అదనపు గదుల నిర్మాణం మౌలిక వసతులకు కావలసిన నిధుల కోసం ఎస్టిమేషన్స్ తయారు చేసి తనకు పంపాలని డీఈఓ విజయ కుమారి కుమారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి తహసిల్దార్ స్వామి అక్షయ ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్ ఎన్జీవో సలహాదారులు అరుంధతి అకాడమిక్ హెడ్ శ్రీదేవి, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ హైమా, విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు. ఈ పర్యటనలో డీఈఓ విజయ్ కుమారి బాచుపల్లి ఎమ్మార్వో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీటి సమస్యలను పరిష్కరిస్తా

## - జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్



**నాగారం, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :** నాగారం మున్సిపల్ పరిధిలోని తాగునీటి సమస్యలను పరిష్కరిస్తానని జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ తెలిపారు. మంగళవారం 16వ వార్డు సాయి ధరణి కాలనీ ఫేస్ 2 లో నీటి సమస్యను పరిష్కరించినందుకు కాలనీ వాసులు మేనేజర్ ను అభినందించారు. కార్యాలయంలో ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జలమండలి మేనేజర్ సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ తన పరిధిలో జలమండలి ద్వారా ఎటువంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. జలమండలి ద్వారా ఉన్నతాధికారుల సహకారంతో ప్రజలకు సంబంధించిన నీటి సమస్యలు ఏవైనా సరే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్వరమే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అలానే వాటర్ బిల్లులు సకాలంలో చెల్లించి జలమండలికి సహకరించాలని చెప్పారు. సాయి ధరణి కాలనీ మూడవ లైన్ వద్ద వాటర్ లీకేజ్ సమస్య పరిష్కరించిన తర్వాత ఏదైతే గుంట ఏర్పడినదో వెంటనే సిబ్బందికి అక్కడ సిమెంట్ పని పూర్తిచేయమని వారిని కలసిన ప్రజల సమక్షంలోనే ఆదేశించారు. సాయి కిరణ్ గౌడ్ మేనేజర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మున్నంగి వెంకటరమణ, రావినూతల సీతారామ య్య, హరి భాస్కర్‌పాకాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురం కాలనీ చౌరస్తాలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా అవిష్కరణ

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నాయకుడి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్,విగ్రహ దాత, ఆర్గనైజర్ శ్రీ రామచంద్రారెడ్డి, మహాదేవపురం కాలనీ అధ్యక్షులు వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ దుగ్యాల, సొంటి రెడ్డి పున్నారెడ్డి, గోపాల్, అసోసియేషన్ సభ్యులు జగదీశ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, దిలీప్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, యాదగిరి చారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోపికృష్ణ కాలనీ జిల్లా మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాధునికి నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ బిజెపి నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద్ గౌడ్, ఎం. శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

- (నాగారం, తెలంగాణ దిశ)

# సంపాదకీయం

## చట్టాలు కాలరాచి..

### నీతివాక్యాలు మాట్లాడడమా..?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు. బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేందుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం –కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగు దేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడాలభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్‌చర్యనుఅంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి.









దూలపల్లి అశోక ఎ-ల-మ్యెసన్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాధునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.
- (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

# గణపతి నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్,సెప్టెంబర్ 02, (తెలంగాణ దిశ):** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు డివిజన్ల పరిధిలోని గణేష్ మండపాలను కాంగ్రెస్ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మంటప నిర్వాహకులు చేపట్టిన అన్న ప్రసాద వితరణ, నిమజ్జన కార్యక్రమాలలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అచ్చగొని దినేష్ గౌడ్ అండ్ టీం, మల్లాపూర్ ఓల్డ్ విలేజ్,
దంతూరి సుమంత్ రాజ్ గౌడ్ అండ్ టీం, భవాని నగర్ కాలనీ మేకల శివ కుమార్ అండ్ టీం, చండీయానగర్, సంఘాని వీరరాజు అండ్ టీం, నాగలక్ష్మి నగర్ మల్లాపూర్ శివాజీ సోల్జర్స్, టిల్లు ముదిరాజ్ అండ్ టీం,లక్ష్మి నగర్ చిరంజీవి లడ్డు అండ్ టీం, ఓల్డ్ మీర్ పేట్ కెఎల్.రెడ్డి నగర్,గొంటి గాంధీ అండ్ టీం, నాగలక్ష్మి నగర్ మీనా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్, బన్నీ ముదిరాజ్ అండ్ టీం, నాగలక్ష్మి నగర్ లలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం!



**అదిలాబాద్,తెలంగాణ దిశ :** రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎన్నికలు జరగడంతో అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో స్థానిక సంస్థలైన 400 గ్రామపంచాయతీలు 156 ఎంపీటీసీ స్థానాలు 18 జడ్పిటిసి స్థానాలు., మూడు మున్సిపాలిటీలు, 96 వార్డ్ కౌన్సిల్ స్థానాలు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు వీటన్నిటికీ నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కాగా జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ పాలకవర్గ ముగిసి ఏడాది దాటిపోయింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఈ ఎన్నికలు కావడంతో అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడుగా ప్రవర్తిస్తూ అన్ని జిల్లాల్లో మెజార్టీ స్థానాలు గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. ఆయా జిల్లాలకు జిల్లా ఇన్చార్జిల నియమించి సెట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు నియోజ కవర్గ ఇన్చార్జిలు డిసిసి అధ్యక్షులు మండల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చర్యలు చేపట్టిందిరాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బీసీ కులగలను చేపట్టి 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తూ చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా అమలు అయ్యే అవకాశం లేదు.అయితే చట్టబద్ధత కాకపోయినప్పటికీ పార్టీ పరంగా బీసీలకు 42 సీట్లు కేటాయించి ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవాలని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం బీసీలకు అత్యధిక సీట్లు వస్తాయని ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో కొనసాగించిన రిజర్వేషన్లు అమలు చేస్తారా కొత్త రిజర్వేషన్లు మారుస్తారని అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియను పక్కకు పెట్టి బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు వ్యూహం పన్నుతున్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నిర్మల్ లో బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ముధోల్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ లో అధికార పార్టీ అభ్యర్థి వేడుమ బోజ్జు పటేల్ పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే పార్టీకి ఎమ్మెల్యేలు రాతి నెత్తిన లేకపోగా గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్ మొత్తం కాంగ్రెస్ బిజెపి వైపు మొగ్గు చూపడంతో కొందరు లీడర్లు మాత్రమే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఖానాపూర్ లో ఓడిపోయిన అభ్యర్థి జాన్సన్ నాయక్ నిర్మల్ లో మాజీ జెడ్పి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, ముధోళ్ళ లోలం శ్యాంసుందర్ కిరణ్ కారే రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ మద్దతు ధరలను ఎన్నికల బరిలో దింపేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ లో ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి. నిర్మల్లో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముధోళ్ లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, ఖానాపూర్ లో సెట్టింగ్ ఎమ్మెల్యే వేడుమ బుజ్జు పటేల్ పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వారి మద్దతుదారులను గెలిపించుకునేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి తోడు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ గారి నిర్మల్ నియోజకవర్గాలపై తమ పట్టు సాధించే విధంగా రాష్ట్ర మంత్రాలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యే ఎన్నికలు 18 నెలలు గడుస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించి అందులో కొన్ని పథకాలను అమలు చేసినప్పటికీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పెన్షన్ల పెంపు పై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నది. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నిధుల కొరత కారణంగా అభివృద్ధి జరగకపోవడంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత వ్యతిరేకత ఉంది, నిర్మల్ నుంచి గెలుపొందిన బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి పై కూడా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఆ పార్టీ నాయకులు ఆయనపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండకపోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం సీనియర్ నేతలను విస్మరించడంతో మహేశ్వర్ రెడ్డి పై కేడర్ తో పాటు యువకులు కూడా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీలో పని చేస్తున్న ముఖ్య నేతలు జూనియర్ సీనియర్లుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో అసలైన కార్యకర్తలు ఎవరికి మద్దతు పలకాలో అర్థం కాక సైలెంట్ గా ఉండిపోతున్నారు. ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి. ఎమ్మెల్యే పై అంత వ్యతిరేకత లేనప్పటికీ ఒక రెండు వర్గాలు మాత్రమే ఆయన ప్రోత్సహిస్తున్నారని మిగతావారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో బిజెపి మద్దతుదారులు ఆ పార్టీని విడి అధికార కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తేనే తమ రాజకీయ ఉనికి ఉంటుందని భావిస్తున్న గ్రామీణ లీడర్లు పార్టీ ముఖ్య నేతల మద్దతు కోసం కృషి చేస్తూనే గ్రామాల్లో వారి వారి అనుచర గణాన్ని ఎన్నికలకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది. హైకోర్టు సెప్టెంబర్ 30 లోపల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు మూడు పార్టీలకు రెఫరెండ గా కావడంతో తమ మద్దతు దారులను గెలిపించుకునేందుకు పార్టీ ముఖ్య నేతలందరూ కూడా శమటోడ్చి కష్టపడి పని చేయాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారుఅయితే గత ఎన్నికల్లో గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు తిరిగి మరొకసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహాన్ని సూపుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ఆ పార్టీలో కష్టపడి పనిచేసిన పార్టీ ముఖ్య కార్యకర్తలు కూడా ఈ అవకాశాన్ని సద్విని చేసుకుని తమ రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకునేందుకు ఎన్నికల దోహద పడతాయని భావిస్తూ పల్లె ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంత ఓటర్లు మాత్రం ఏ పార్టీ ముగ్గు ఊపుతారోనని అందరూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !



రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు... అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్ట ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

## జిల్లాల పర్యటనకు జనసేనాని



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** జనసేన పార్టీ విశాఖపట్నంలో పార్టీ కార్యకర్తల సమావేశం పెడుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశానికి హాజరవుతారు. అయితే విశాఖపట్నం నుంచి ఇక కార్యకర్తల్లో జోష్ నింపేందుకు పవన్ కల్యాణ్ సిద్ధమయిన ట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలతో పాటు కూటమిపైన తన పట్టు నిలుపుకునే ప్రయత్నంలో భాగంగానే ఆయన వరసగా కార్యకర్తల సమావేశాలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన తర్వాత సరైన పదవులు రాకపోవడంతో పాటు, కూటమిలోని ఇతర పార్టీల నేతల నుంచి సహకారం అందడం లేదని కార్యకర్తలు కొంత అసంతృప్తితో ఉన్నారు.. ఈ సమయంలో క్యాడర్ లో జోష్ నింపేందుకు పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనలు పెట్టుకున్నట్లు తెలిసింది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగనున్నాయి. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈసారి ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు పవన్ కల్యాణ్ కార్యకర్తలను ముందుగా ప్రిపేర్ చేయడానికి ఈ కార్యక్రమం భుజానకెత్తుకున్నట్లు తెలిసింది. ప్రతి జిల్లాలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారికి సరైన భరోసా ఇవ్వడంతో పాటు భవిష్యత్ లో తన ప్రణాళిక ఏంటన్నది కూడా పవన్ వివరించే అవకాశముందని తెలుస్తుంది. దీనివల్ల పార్టీకి, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ తొలిగిపోతుందని ఆయన భావిస్తున్నారు. ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ ఎందుకు సర్దుకుపోతున్నానని... నిజానికి వచ్చే నెల నుంచి పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడానికి జిల్లాల పర్యటనను సెప్టంబరు నుంచి చేస్తానని ఇటీవల మీడియాకు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెలాఖరులోనే ఆయన విశాఖ జిల్లా కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇప్పటికే సర్దుకుపోతున్నారన్న అభిప్రాయం కలిగింది. అయితే తాను ఎందుకు సర్దుకుపోతున్నానో కార్యకర్తలకు వివరించే అవకాశముంది. అలాగే జిల్లాలో టీడీపీ నేతలు సహరించకపోతే పార్టీ నాయకత్వానికి తెలియచేయడానికి ఒక నాయకుడిని కూడా నియమించే ఆలోచనను పవన్ కల్యాణ్ చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన విశాఖ తో ప్రారంభమయినట్లేనని అంటున్నారు.

# సీఈసీపై అభిశంసన...

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడానికి ఆయనపై అభిశంసన తీర్మానం తీసుకువచ్చే అంశాన్ని 'ఇండియా' కూటమి పరిశీలిస్తోంది. ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలు సన్నాహాలు ప్రారంభించాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.ఎన్నికల కమిషన్ 'ఓట్ల చోరీ' చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆగస్టు 7న ఆరోపించారు.అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమైనవని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈనెల 17న జరిగిన విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు. సీఈసీ మీడియా సమావేశం తర్వాత, ప్రతిపక్ష పార్టీల ఎంపీల సమావేశం జరిగింది."ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలకు మీడియా సమావేశంలో సీఈసీ సమాధానం ఇవ్వలేదు. బదులుగా, ప్రశ్నలు లేవనెత్తినందుకు ప్రతిపక్షాలను ఆయన ఎగతాళి చేశారు. రాజకీయాల్లో పాల్గొనడం సీఈసీ పనా?" అని వేణుగోపాల్ ప్రశ్నించారు.సీఈసీపై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలకు తగినంత సంఖ్యాబలం ఉందని వేణుగోపాల్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన చట్ట నిబంధనలను కూడా ఆయన ప్రశ్నించారు.ఇంతకీ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఆ పదవిలో నియమించడం, తొలగించే విధానం ఏంటి?దేశంలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడం ఎలక్షన్ కమిషన్ బాధ్యత. దీని అధికారులను అంటే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను భారత రాష్ట్రపతి నియమిస్తారు.దీని కోసం, ముగ్గురు సభ్యుల ఎంపిక కమిటీ సిఫార్సులు చేస్తుంది. ఈ కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా లోక్‌సభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి మండలి సభ్యుడు ఉంటారు.కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఎంపిక కమిటీకి అభ్యర్థుల పేర్లను ప్రతిపాదిస్తుంది.ఎన్నికల కమిషనర్ నియామకం, వారి పదవీకాలం, తొలగింపు ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324,'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్(అపాయింట్మెంట్స్, కండీషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టెన్యూర్) యాక్ట్, 2023' నిబంధనల ప్రకారం జరుగుతాయి.ఈ చట్టం ప్రకారం, ఈ పదవులకు ఎంపికైన వారు గతంలో ప్రభుత్వం లో కార్యదర్శి స్థాయి పదవుల్లో పనిచేసి ఉండాలి. ఎన్నికల నిర్వహణలో కూడా అనుభవం ఉండాలి.సదరు అధికారిని ఆరు సంవత్సరాల పదవీకాలం లేదా 65 సంవత్సరాల వయస్సు వరకు (ఏది ముందు అయితే అది) నియమిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఇచ్చే సౌకర్యాలు, ప్రయోజనాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ పొందుతారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో జ్ఞానేష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఎన్నికల సంఘం సభ్యుల నియామకం కోసం రూపొందించిన కొత్త చట్టం ప్రకారం బాధ్యతలు స్వీకరించిన మొదటి సీఈసీ ఆయనే.2023 చట్టం రాకముందు, ఎన్నికల కమిషనర్ల నియామకం 1991 ఎలక్షన్ కమిషన్ (సర్వీస్ కండీషన్స్ అండ్ కండక్ట్ ఆఫ్ బిజినెస్ ఆఫ్ ఎలక్షన్ కమిషనర్స్)యాక్ట్ ప్రకారం జరిగేది. కానీ ఈ చట్టంలో ఎంపిక ప్రక్రియను నిర్వచించలేదు. ఫలితంగా, ప్రధానమంత్రి, మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించేవారు.ఎన్నికల కమిషనర్ల సంఖ్యను ఎప్పటికప్పుడు నిర్ణయించే అధికారం రాష్ట్రపతికి ఉండేది. పాత చట్టం ప్రకారం, ఎన్నికల కమిషనర్ల జీతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా ఉండేది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను "సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాదిరిగానే, అదే కారణాలతో" పదవి నుంచి తొలగించవచ్చు. 2023 చట్టంలోని సెక్షన్ 11(2) కింద ఇలాంటి నిబంధన ఉంది. ఆర్టికల్ ప్రకారం, "ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప మరే ఇతర ఎన్నికల కమిషనర్ లేదా ప్రాంతీయ కమిషనర్‌ను పదవి నుంచి తొలగించకూడదు"రాజకీయ ఒత్తిడి నుంచి ఎన్నికల కమిషన్ ను రక్షించడానికి, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించే ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా చాలా కష్టతరం చేశారు.

2023లో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సమీక్షించింది, ఎన్నికల కమిషనర్లను తొలగించే ప్రక్రి యను మార్చడానికి రాజ్యాంగ సవరణ అవసరమని పేర్కొంది. సుప్రీం కోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానాన్ని నిర్దేశించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 124 (4) ప్రకారం, "దుష్ప్రవర్తన లేదా అసమర్థత నిరూపితమైతే" మాత్రమే సీఈసీని తొలగించడానికి చర్య తీసుకో వచ్చు. దుష్ప్రవర్తనలో అవినీతి పద్ధతులు లేదా పదవీ దుర్వినియోగం ఉండవచ్చు. ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి తగని చర్యలు లేదా అధికారిక విధులను నిర్వర్తించడంలో స్పష్టమైన వైఫల్యాలు కూడా ఇందులో ఉన్నాయని కాలానుగుణంగా కోర్టులు పేర్కొన్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించడానికి, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు దుష్ప్రవర్తన లేదా అసమర్థతను స్పష్టంగా ఆరోపించే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.ప్రతిపాదన ఆమోదం పొందిన తర్వాత, ఆరోపణల చెల్లుబాటును తనిఖీ చేస్తారు. దీని కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు.సీఈసీని తన పదవి నుంచి తొలగించడానికి, పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ తర్వాత, తొలగింపు ఉత్తర్వుకు రాష్ట్రపతి తుది ఆమోదం ఇవ్వాలి.ఆగస్టు 7న జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల సంఘంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు.బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి 'ఓట్ల చోరీ'కి పనిచేస్తున్నాయని, 'బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్లను దొంగిలించే ప్రయత్నం' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చిన తర్వాత ఈ సందేహాలు మరింత బలపడ్డాయని ఆయన చెప్పారు.ఇది 'ప్రజాస్వామ్య వ్యతిరేక కుట్ర'గా విమర్శిస్తూ, ఆధారాలంటూ కొన్ని వివరాలు కూడా చూపించారు రాహుల్. దీనికి సంబంధించి కొన్ని ఉదాహరణలిచ్చారాయన. రాహుల్ గాంధీ తాను చెబుతున్నది నిజమని నమ్మితే అఫిడవిట్‌పై సంతకం చేసి, ఫిర్యాదు చేయాలని ఎలక్షన్ కమిషన్ సూచించింది. అంతేకాదు, రాహుల్ ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాల ఆరోపణలు 'గందరగోళాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం' అని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రాజకీయ పార్టీల డిమాండ్ మేరకే మొదలు పెట్టామని ఎన్నికల సంఘం తెలిపింది.ఎస్ఐఆర్‌కి సంబంధించిన డాక్యుమెంట్లను రాజకీయ పార్టీలు నామినేట్ చేసిన బూత్ స్థాయి ఏజెంట్లు ధ్రువీకరిస్తారని జ్ఞానేష్ కుమార్ చెప్పారు.

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను వెంటనే చదును చేయ్యాలి


**గ్రౌండ్ ను విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురావాలి**

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

**గోదావరిఖని,తెలంగాణ దిశ :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం (గ్రౌండ్) ను వెంటనే చదును చేయాలని కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోనే ఉస్మానియా యూనివర్సిటీని తలపించే విధంగా డిగ్రీ కళాశాల ఉందని, అలాంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంను మెడికల్ కళాశాలకు కేటాయించి, డిగ్రీ కళాశాలకు మైదానం లేకుండా గత ప్రభుత్వం కుట్ర చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు పోలీస్,ఆర్మీ ఉద్యోగాలకు సాధించారని, గ్రౌండ్ లేకపోవడం వల్ల ఎన్ సి సి,ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంటనే ఎన్ సిసి,ఎన్ ఎస్ ఎస్ కి పెట్టింది పేరు అని ఆయన అన్నారు. రామగుండంఎమ్మెల్యే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పై ప్రత్యేక దృష్టి సరించాలని, విద్యార్థులు గమ్యాన్ని చేరే విధంగా సంబంధిత విద్యాధికారులు కూడా స్పందించి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను చదును చేసి విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురావా లని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.




# డ్రోన్లతో ఆటకట్టిస్తున్నారు...



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ఏపీ పోలీసులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేసులను ఛేదించడంలో టెక్నాలజీని వాడుకుంటున్నారు. ముఖ్యంగా డ్రోన్ల సహకారంతో నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సహా పలు నేరాలను అరికట్టడానికి పోలీసులు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. డ్రోన్లతో నేరాలు సైతం తగ్గుముఖం పడుతుండడం విశేషం. తాజాగా చిత్తూరు జిల్లాలో పోలీసులు డ్రోన్ల సాయంతో అంతర్ జిల్లా జూద ముఠా ఆట కట్టించారు. పొదల్లో పేకాట ఆడుతున్న వారిని డ్రోన్ల సాయంతో పట్టుకున్నారు. వారి నుంచి భారీగా నగదు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు జిల్లా ముసలి పేడు పొలాల్లో గుంపుగా కొంతమంది పేకాట ఆడుతున్నారు. దీనిపై సమాచారం రావడంతో పదిమంది పోలీసులు డ్రోన్ల సాయంతో వెతుకులాట ప్రారంభించారు. ఓ పొలం సమీపంలోని పొదల్లో ఎవరికీ కనిపించకుండా వారు పేకాట ఆడుతున్నారు. ఆ లోపలికి వెళ్లిన డ్రోన్.. అక్కడ పదుల సంఖ్యలో మనుషులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం రావడంతో ఆ పొదల్లోకి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తిరుపతికి చెందిన ఇద్దరు, కడప జిల్లాకు చెందిన ఐదుగురు, రాజంపేటకు చెందిన ఇద్దరు, మరో ఇద్దరు స్థానికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2,36,740 నగదుతో పాటు 12 సెల్ ఫోన్లు, నాలుగు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. మరో 9 మంది పరారీలో ఉండడంతో వారి కోసం గాలిస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల చేతికి డ్రోన్ వచ్చింది. డ్రోన్ టెక్నాలజీని వాడుకొని నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పోలీసులు అరికడుతున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నిఘా పెంచారు. దొంగతనాలు, గంజాయి వినియోగం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను డ్రోన్ల ద్వారా గుర్తిస్తున్నారు. డ్రోన్ల సాయంతో పోలీసులు నేరాలను నియంత్రిస్తున్నారు. ఊరికి దూరంగా ఉండే ఖాళీ స్థలాలు, శిథిల భవనాల్లో గంజాయి తాగుతున్న వారిని పట్టుకుంటున్నారు. బహిరంగంగా మద్యం తాగే వారిని, అసాంఘిక శక్తులు గుమిగూ డే ప్రాంతాలను సైతం గుర్తించి వేగంగా అక్కడకు చేరుకుంటున్నారు. వారిని అదుపులోకి తీసుకోగలుగుతున్నారు. విశాఖ జిల్లాలో మన్య ప్రాంతంలో విపరీతంగా గంజాయి సాగు అవుతోంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడుతున్న దాని మూలాలు విశాఖను చూపిస్తున్నాయి. దీంతో డ్రోన్ల సాయంతో గంజాయి సాగుపై దృష్టి పెట్టారు పోలీసులు. మన్య ప్రాంతంలో గంజాయి సాగుతున్న ప్రాంతాలను గుర్తించి దహనం చేస్తున్నారు.

.అప్పటినుంచి పోలీస్ శాఖలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించారు. జిల్లాల్లో ప్రధాన పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే డ్రోన్లు అందించారు. మిగతా పోలీస్ స్టేషన్లకు సైతం అందించనున్నారు. జాతరలతో పాటు పండగ సమయాల్లో కూడా డ్రోన్లు ఎగురవేసి నిరంతర నిఘా పెడుతున్నారు. కోడిపందాలు, జూద మాటలు లేకుండా నియంత్రిస్తున్నారు.

# లాభమా?.. నష్టమా?




అమెజాన్,ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా ఇలా అనేక ఆన్‌లైన్ షాపింగ్ వేదికల్లో పండుగ సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కడలేని ఆఫర్లు కనిపిస్తాయి. కస్టమర్లను టెంప్ట్ చేసేలా ఉంటాయవి. వీటిలో పలు ఈఎంఐ ఆఫర్లు, ప్రధానంగా నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు దర్శన మిస్తుంటాయి. ఎస్బీఐ, యాక్సిస్, ఐసీఐసీఐ, కొటక్ మహీంద్రా, ఫెడరల్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకులతోపాటు బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలూ వీటిని అందిస్తాయి.

అయితే మీరు చేసే లావాదేవీకి సంబంధించి ఉన్న డాక్యుమెంట్లను పూర్తిగా చదివితే ఉత్తమం. ఉదాహరణకు మ్యూచువల్ ఫండ్ ప్రకటనల్ని చూస్తే.. 'మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. స్కీంకు సంబంధించిన అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవండి' అని ఉంటుంది.

దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు డాక్యుమెంట్లలో ఏముందనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమోనని. కనుక మనకు తెలియని కొన్ని చార్జీలు కూడా ఈ నో-కాస్ట్ ఈఎంఐలకు జత కలిసి ఉండొచ్చు. అన్నిసార్లూ ఇలాగే ఉంటుందనేది కాదు. కానీ ముందే పరిశీలించడం తెలివైన పని. మీరు కొనే వస్తువు ధరను మీరు ఎంచుకున్న నెలలతో భాగించండి. ఆ వచ్చేదే ఈఎంఐగా ఉంటే సమస్య లేదు. అంతకన్నా ఎక్కువగా ఉంటే ఏవేవో చార్జీలు పడ్డాయన్నమాటే. ఆయా బ్యాంకులనుబట్టి ఇవి రూ.199 నుంచి రూ.299దాకా ఉంటాయి. అలాగే ప్రాసెసింగ్ ఫీజులుంటాయి. వీటిపై జీఎస్టీ సైతం పడుతుంది. ఇక ఒక్క ఈఎంఐ చెల్లించకపోయినా.. ఆలస్య రుసుములు, జరిమానాలు, వడ్డీలు విధిస్తారు. పైగా క్రెడిట్ స్కోర్ దెబ్బ తింటుంది. సంప్రదాయ మార్కెట్‌లో..:

ఈఎంఐల్లో కాకుండా ఒకేసారి నగదు చెల్లించి కొనే వీలుంటే.. ఒక వస్తువుపై ఆన్‌లైన్‌లో కనిపించే ధరకన్నా మన దగ్గర్లోని దుకాణాలు లేదా ఆయా స్టోర్లలోనే దాని రేటు తక్కువగా ఉంటుంది. అందుకే ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలనుకుంటే మార్కెట్‌లో రేట్లు ఎలా ఉన్నాయి? అన్నది చూసుకోవాలి. దుకాణదారులతో బేరమాడితే ఇంకాతక్కువకు వచ్చే వీలున్నది. పైగా ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర అనవసరపు చెల్లింపులకు తావులేకుండా డీల్ చేసుకోవచ్చు. కాబట్టి ఈపండుగ సీజన్ షాపింగ్‌ను పక్కాగా ప్లాన్ చేసుకోండి. బయట మార్కెట్‌లో, ఆన్‌లైన్‌లో ఏయే ధరలున్నాయి అన్నది చూసుకోండి. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపైలభించే ఆఫర్లనూ గమనించి ముందుకెళ్తే మరింత లాభదాయకం.

# సర్కారీ ఆఫీసుల్లో.. సోలార్ వెలుగులు



**మెదక్,తెలంగాణ దిశ :** ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వా నికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటు కు చర్యలు చేపట్టనున్నా రు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధులు లేనికారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్లలో బకాయిలు పేరుకుపో తున్నాయి.

ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యంత్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.

భవనం పై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోటఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. కలెక్టరేట్,జిల్లా ఆసుపత్రి వంటి విశాల భవనాలపై 100 కిలో వాట్లకు పైబడి సామర్థ్యంతో కూడిన ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా ప్రతిపాదలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. బడ్జెట్ కేటాయింపు లకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. తద్వారా విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజ కనకరంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# అంతకంతకు పెరుగుతున్న అప్పులు..?




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** "రోడ్లు వేస్తున్నాం. విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. మెడికల్ కాలేజీలు కడుతున్నాం. అందరికీ తాగునీరు అందిస్తున్నాం. దేశ సౌభాగ్యాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తున్నాం.. గడచిన పది సంవత్సరాలలో దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించాం. ప్రపంచ వేదికల మీద మన దేశానికి సమున్నత స్థానాన్ని కల్పించాం" ఇలానే ఉంటున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు. మనదేశంలోనే కాదు, ప్రపంచ వేదికల మీద ఆయన ఇలానే మాట్లాడుతున్నారు.వాస్తవానికి ఆయన మాటల్లో కొంత నిజం ఉండొచ్చు.కానీ భారతదేశ అప్పులు మాత్రం అంతకంతకు పెరుగుతున్నాయి.. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటు నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అప్పు రెండు వందల లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దేశస్తుల జాతీయ ఉత్పత్తిలో 56.1 శాతానికి చేరుకుంది. కేంద్రానికి వివిధ రూపాలలో వస్తున్న ఆదాయంలో 37.32% రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాదు.. సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్రం వెల్లడించిన వివరాలు.2015 -16 లో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్లు ఉండగా.. గడచిన పది సంవత్సరాలలో అది 18,190 శాతం పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో రుణాలకు సంబంధించిన నిష్పత్తి 51.5 నుంచి 56.1 శాతానికి చేరుకుంది. దశాబ్ద కాలంలో కేంద్రం 100 లక్షల కోట్లకు మించి అప్పు చెల్లించింది. ఇందులో అసలు 32.61 లక్షల కోట్లు కాగా.. వడ్డీ 85.17 లక్షల కోట్లు కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో వడ్డీలకు సంబంధించిన చెల్లింపుల కోసం 2015 -16లో 36.96% ఉండగా.. ఇప్పుడు ఏకంగా అది 37.32 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో మొదటి స్థానంలో ఉంది. 8.57 లక్షల కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ రెండవ స్థానం, మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నాయి. కేంద్రం అప్పులు 200 లక్షల కోట్లకు చేరిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. తాము అధికారంలో ఉన్నప్పుడు దేశ ప్రజల ఆదాయానికి లోబడి అప్పులు చేశామని.. ఇప్పుడు కేంద్రం మాత్రం ఇష్టానుసారంగా అప్పులు చేస్తోందని.. అప్పులకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. బిజెపి ప్రతిపక్షంలోఉన్న రాష్ట్రాలలో అప్పుల గురించి మాట్లాడుతోం దని.. కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో వారు తెచ్చిన అప్పుల గురించి మాట్లాడటం లేదని సెటైర్లు విసురుతున్నది.

# ఇంజనీరింగ్ కాలేజీల క్వాలిటీ ఆధారంగానే ఫీజులు..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాత ఫీజులే బీ టెక్ కాలేజీల్లో అమలులో ఉంటాయని కౌన్సెలింగ్ నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు కూడా ఆయా కాలేజీల్లో జాయిన్ అయ్యారు. దీంతో గత సంవత్సరం ఎలాంటి ఫీజులు వసూలు చేశారో.. ప్రస్తుతం కూడా అవే ఫీజులు వసూలు చేశారు. ఆ ఫీజులకే విద్యార్థులు అడ్మిషన్లు కూడా తీసుకున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా.. వీటిపై స్పందించిన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరి ంచుకుంది.విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.

కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది.విద్యార్థుల హాజరుశాతం,ఫేషియల్ రికగ్నిషన్‌అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్‌మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది.ఈ విధానంవల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపో వచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమా ణలను పెంచుతుం దని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగా ణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటువిద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలోఉంచుకోవాల్సి ఉంటుంది.ఏటా లక్షల్లో విద్యార్థులు బీటెక్ పూర్తిచేసుకొనిబయటకు వస్తున్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ అనేవి కొంత మందికి మాత్రమే వస్తున్నాయి. రానివాళ్లు బయట మార్కెట్లో ఉద్యోగం కోసం ప్రయ త్నిస్తున్నారు. చదివిన చదువుకు సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసేవారు ఇప్పటికే చాలా మంది ఉండగా.. కొత్తగావచ్చేవారితో ఆసంఖ్య పెరుగుతోంది.దీనికి గలకారణం విద్యా ర్థులు కమ్యూనికేషన్ స్కిల్స్,నాణ్యమైన విద్య లేకపోవడమే. దీనిలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మణుగూరులో బూడిద బతుకులు


## మసిబారుతున్న పల్లెలు

**మణుగూరు,తెలంగాణ దిశ :** భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వెలుగులతో పాటు సమీప గ్రామాలకు వ్య ర్థాలను పంచుతోంది. పొగ ద్వారా వచ్చే వా యు కాలుష్యానికి తోడు బొగ్గుమండించగా మిగిలిన బూడిద ప్రజలను కమ్మేస్తుంది. ప్రజలతో పాటు పశువులు సైతం అనారోగ్యానికి గుర వుతున్నాయి. పల్లెల నుండి పచ్చని చెట్ల వరకుబూడిద కమ్మేయడంతో ఎండి పోతున్నాయి. పంటలు సైతం వేయలే కపోతున్నా మని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గ్రీన్ బెల్టు ఏర్పాటు, రక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్య వహరిస్తున్నా రనీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు (బిటిపిఎస్) పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందులపై విజయ క్రాంతి పరిశీలనాత్మక కథనం...ఎక్కడైనా పరిశ్రమలు వ స్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయి.కానీ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న బిటిపి ఎస్ పరిసర పల్లెలకు పరిశ్రమ శాపంలా మారిందని గ్రామాలలో కాలుష్యం భయాం దోళనలు రేకెత్తిస్తోందని, థర్మల్ స్టేషన్ నుంచి వెలువడే పొగ,బూడిద వల్లవాయు, జల కాలుష్యం ఏర్పడు తోం దని స్థానికులు చెబుతున్నారు. రోజుకు వం దల సంఖ్య లో లారీల ద్వారా బూడిద తరలింపు జరపడం వ ల్ల చుట్టుపక్కల గ్రామా ల్లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరిందని వాపోతు న్నారు.ప్లాంట్ చిమ్నీల నుంచి వెలువడే పొగ ఉ క్కిరి బిక్కిరి చేస్తుండ గా బూడిద వ్యర్థాలు గాలిలో కలసి కాలుష్యం పెరిగి పచ్చటి పల్లెలను బూడిద కమ్మే స్తోంది. థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడే వాయుకాలుష్యం దెబ్బకు పరి సర గ్రామాలు విలవిల లాడు తుండగా ఆయా కాలుష్య కారకాలను పీల్చుకుని ప్రజ లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇక పశు పక్ష్యాదుల సంగతి సరే సరి.

విష పూరిత కాలుష్య రేణువులు వెలు వడకుండా చర్యలు చేపట్టాల్సి ఉన్నా..బిటిపి ఎస్ అధికారుల పట్టింపులేని తనంతోనే తమకు ఈ ఇబ్బందులు ఎదురవు తున్నాయని బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు, ఆం దోళనలు చేసి నప్పుడు ప్రజా ప్రతినిధుల సమక్షంలో హామీలుఇస్తున్నా.. ఆత ర్వాత వాటిని తుంగలో తొకడం షరామా మూలైందని మండి పడుతున్నారు... కళ్లు, ఒళ్లు మండి పోతున్నా యని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.భద్రాద్రి పవర్ ప్లాంట్ నుండి వెలు వడుతున్న బూడిద (యాష్) తరలించే బూడిద ట్యాంకర్లే ప్రధాన రహదారి నిండా దర్శనమిస్తున్నాయి. వాటి మూలంగా అనేక ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాంకర్ల నుండి వెలువడుతున్న బూడిదతో పీల్చేగా లి... తినే తిండి.. తాగే నీరూ కలుషితమై ప్రజలను అనారోగ్య పాలు చేస్తోంది. శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులతో జీవితాలు మసకబారి పోతున్నా యి.చివరకు పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు బూడిద ముసిరిన బతుకులుగా మారుతున్నాయి. బూడిద, దుమ్ము, ధూళి కారణంగా ఒంటిపై దద్దుర్లు , చర్మంపై మచ్చలు వస్తున్నా యని, ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పరిశ్రమ ప్రభావిత గ్రామాలో యాజ మాన్యం తో పాటు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారం వారం వైద్య పరీక్షలు చేయా ల్సి ఉన్నా గ్రామాల్లో ఆపరిస్థితి కనిపించడం లేదని. ప్రారంభంలో కొంత కాలం సీఎస్ ఆర్ కింద యాజమాన్యం మొక్కుబడి శిబిరాలు నిర్వహిం చినా.. ఇ ప్పుడు తమ వైపు కన్నెత్తి చూడటం లేదనిబాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్లాంట్ నుండి వెలబడుతున్న యాష్ కా రణంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అ నేక ఇబ్బందులకు గురవుతున్నారు. త్రాగే మంచి నీటి నుండి పండించే పంటల వరకు ప్రజలుఇ బ్బందులను పడుతున్నారు. పరిసర గ్రామాలైన చిక్కుడు గుంట, దమక్క పేట, సాంబాయి గూడెం, రాయిగూడెం, పోతిరెడ్డి పల్లి, ఏడుల్ల బయ్యారం, సీతారాంపు రం, ఉప్పాక, బొమ్మరాజుపల్లి తదితర గ్రామాల ప్రజలు నిత్యం బూడిదతో సహ జీవనం చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా పవర్ ప్లాంట్ ను కొనసాగించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదే శాలు ఉన్నప్పటికీ వాటిని పాటించడంలో బిటిపిఎస్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిత్యం మంచు దుప్పటిలా గ్రా మాలన్నీ బూడిదతో దర్శనమిస్తున్నాయి. వచ్చని చెట్లు బూడిద పారి నల్లగా మారిపోతున్నాయి.వరి, ఎత్తి, మిరప సాగుచేసే రైతుల కు దిగు బడులు తగ్గి అర్థం కాని పంట తెగు ళ్లతో నష్ట పోతు న్నామని ఆందోళన చెందు తున్నా రు .ఈ విషయంపై రాజ కీయనా యకులు,పలువురు ప్రకృతి ప్రేమికులు పలు మార్లుచర్యలు తీసుకోవా లని కోరిన కాలు ష్య సమస్యను అరికట్టడంలో ప్లాంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటి కైనా పవర్ ప్లాంట్‌యాజమాన్యం స్పందించి గ్రామాలలో కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికా చదువులపై అనిశ్చితి!

## ట్రంప్ సర్కారు విధానాలే కారణం - సగానికి తగ్గిన భారత విద్యార్థులు



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల వల్ల స్టూడెంట్ వీసాలపై అమెరికాకు వెళ్లేవారి సంఖ్య జూలైలో దారుణంగా తగ్గిపోయింది. జూలైలో కేవలం సుమారు 79,000 మంది మాత్రమే అమెరికాకు వెళ్లారు. 2025లో నెలవారీ గణాంకాలను పరిశీలించినపుడు జూలైలోనే అత్యధికంగా 28 శాతం తగ్గుదల కనిపించింది. భారత్ నుంచి వెళ్లే విద్యార్థులు 46 శాతం మేరకు తగ్గిపోగా, చైనా నుంచి వెళ్లేవారు 26 శాతం వరకు తగ్గిపోయారు. నిరుటితో పోల్చుకున్నపుడు వరుసగా నాలుగో నెలలో ఈ తగ్గుదల నమోదైంది. యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ డాటాను విశ్లేషించిన బ్లూమ్‌బెర్గ్ ఈ వివరాలను వెల్లడించింది. 2023-24 విద్యా సంవత్సరంలో 3,32,000 మంది భారతీయ విద్యార్థులు అమెరికన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎన్‌రోల్ అయ్యారు. ఆ ఏడాదిలో విదేశీ విద్యార్థుల్లో అత్యధికులు భారతీయులే. ఆ తర్వాతి స్థానంలో 2,77,000 మందితో చైనా విద్యార్థులు ఉన్నారు. ఆ సంవత్సరంలో రికార్డు స్థాయిలో 11 లక్షల మంది విదేశీ విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. మొదటిసారి

అమెరికాకు వెళ్లే విదేశీ విద్యార్థులు 30 శాతం మేరకు తగ్గుతారని ఆ దేశంలోని విద్యా సంస్థలు అంచనా వేశాయి. ఫలితంగా 2.6 బిలియన్ డాలర్ల మేరకు ట్యూషన్ రెవిన్యూ నష్టం వస్తుందని అంచనా వేశాయి. మరో అంచనా ప్రకారం, ఈ ఏడాదిలో 1,50,000 మంది విద్యార్థులు తగ్గుతారని, ఫలితంగా ఆగస్టు చివరి-సెప్టెంబరు ప్రారంభంలో సెమిస్టర్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టర్‌కు 7 బిలియన్ డాలర్ల నష్టం వస్తుందని, అమెరికాలోని వివిధ నగరాల్లో 60,000కుపైగా ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని తెలుస్తున్నది.

**బిగ్ బ్యూటిఫుల్ కాదు, బిగ్ అగ్లీ చట్టం!:** ట్రంప్ సర్కారు తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ వల్ల అనేక మార్పులు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయాలకు నిధుల కోత, ఉద్యోగులపై వేటు వంటి వాటితో పాటు భారతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. తాజాగా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000కుపైగా స్టూడెంట్ వీసాలను రద్దు చేసింది. వీసా స్క్రూటినీ కఠినతరం అయింది. వీటిలో సుమారు 4,000 వీసాల రద్దుకు కారణం క్రిమినల్ ఉల్లంఘనలని, ఉగ్రవాదానికి మద్దతిచ్చినందుకు 200-300 వరకు రద్దయ్యాయని తెలిపింది. మరోవైపు యూఎస్ ఇమిగ్రేషన్ అధికారులు వీసా దరఖాస్తుదారుల సామాజిక మాధ్యమాల ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అమెరికాకు వ్యతిరేకంగా కానీ, యాంటీసెమెటిక్ కంటెంట్ కానీ ఉన్నాయేమో చూస్తున్నారు. దీంతో దరఖాస్తుదారులు పెట్టే ప్రతి పోస్టు ముప్పు తెచ్చిపెట్టేదిగా భావించవలసి వస్తున్నది.

**వీసా ఇంటర్వ్యూలు వాయిదా:** స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల మేరకు కాన్సులేట్లు ఎఫ్-1 వీసాల కోసం కొత్త అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపేశాయి. దీంతో చాలా మంది ఆశావహులు చిక్కుకుపోయారు లేదా తమ ప్రణాళికలను వాయిదా వేసుకున్నారు. ఒకవేళ ఇంటర్వ్యూలు మంజూరైనా, దరఖాస్తుదారులు మునుపెన్నడూ లేనంత స్థాయిలో తనిఖీలకు గురవుతున్నారు.



# డైరక్ట్ ఫైట్ కు దిగిన రాజగోపాలరెడ్డి

**నల్గొండ,తెలంగాణ దిశ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలో ఫ్రస్టేషన్ పీక్స్ కు చేరుకున్నట్లు కనిపిస్తుంది.తనకు మంత్రి పదవి దక్కకపోవడానికి అసలు కారణం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గట్టిగా భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరిందే ఆయన మంత్రి పదవి కోసం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని గట్టిగా ఆశించారు. అందులోనూ కాంగ్రెస్ హైకమాండ్ తనకు అనుకూలంగా ఉందని ఆయన నమ్మి భారతీయ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు. 2018 ఎన్నికల్లో మునుగోడు ఎన్నికల్లో గెలిచినా తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాలను నిరసిస్తూనే ఆయన పార్టీ పదవికి రాజీనామా చేశారు. బీజేపీలో చేరి తిరిగి ఉప ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. దీంతో ఆయన 2023 ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. అయితే తొలి విడత మంత్రివర్గం ఏర్పాటు సమయంలోనే తనకు మంత్రి పదవి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశించారు. కానీమరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉంచడంతో మలి విడత మంత్రి పదవి వస్తుందని భావించారు. ఢిల్లీకి వెళ్లి తన పరిచయాలను ఉపయోగించి లాబీయింగ్ చేసుకుని మరీ వచ్చారు. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ తో పాటు తనకు కూడా మంత్రి పదవి దక్కుతుందని భావించారు. ఆఫ్ ది రికార్డుగా మాట్లాడుతూ తనకు హోం మంత్రి పదవి అంటే ఇష్టమని కూడా ఆయన వ్యాఖ్యానించారంటే మంత్రి పదవిపై ఎంత మక్కువో ఇలా చెప్పకనే అర్థమవుతుంది. అయితే అదే సమయంలో సీనియర్ నేత జానారెడ్డిపై కూడా ఆయన ఆరోపించారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతుంది జానారెడ్డి అని ఆయన కుండబద్దలు కొట్టి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే మలి విడతలోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కానీ ఆయనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి వరించింది. ముగ్గురికి మాత్రమే అవకాశం ఇచ్చింది. దీంతో ఆయన ఒకింత ఆగ్రహానికి గురయ్యారు.

గత కొంతకాలంగా ఫ్రస్టేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించకుండా విమర్శలు చేస్తున్నారు. ట్వీట్లు కూడా పెడుతున్నారు. కానీ తాజాగా రేవంత్ రెడ్డిపై విమర్శలను నేరుగా చేస్తున్నారు. బిల్లులచెల్లింపులలో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు. పదవులు మీకే..పైసలు మీకేనా...అంటూ నిష్టూరమాడారు. పదవులు తీసుకోండి.. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పైసలు ఇవ్వండి..అంటూ మా మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దంటూ వ్యాఖ్యానించారు. ఇంతకుముందువ రకూ రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ఈ సారి మాత్రం నేరుగా ఆయన పేరు ప్రస్తావించి మరీ విమర్శలు చేయడం అధికార పార్టీలో చర్చనీయాంశమైంది.

దీన్ని బట్టి చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇక నేరుగా వార్ కు సిద్ధమయినట్లే కనిపిస్తుంది. కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇవ్వకపోవచ్చన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే ఏది ఏమైనా.. హైకమాండ్, పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నప్పటికీ అన్నింటికీ తాను సిద్ధంగానే ఉన్నట్లు ఆయన కనపడుతున్నారు.

అందుకే తెగించి మాట్లాడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలే చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆ వ్యాఖ్యలను పార్టీ క్రమశిక్షణ కమిటీపరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన మీడియాకుచెప్పారు. అయితే క్రమశిక్షణ కమిటీతీసుకునే నిర్ణయం కాదన్నదిఅందరికీ తెలుసు.ఇది పార్టీ హైకమాండ్ తీసుకోవాల్సిన నిర్ణయం.అది తేలాలంటే మరోమూడేళ్లు గడిచిపోవాల్సిందే తప్ప ఎటువంటి చర్యలుండవన్న ధీమా కోమటిరెడ్డి అనుచరుల్లో కనపడుతుంది. తర్వాత రాజెవరో? ఏమో? అన్న రీతిలో ఉంది.

## పాపం... కమ్మ నేతలు..!?

**విజయవాడ,తెలంగాణ దిశ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ప్రస్తుత మంత్రి వర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కొందరు నేతలు విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. సీనియర్ నేతలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం నేతలు కూడా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ రెండు జిల్లాలకు చెందిన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలకు కేబినెట్ లో ఐదేళ్లు అవకాశం దక్కే ఛాన్స్ లేదంటున్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు కావడమే మంత్రి వపదవి దక్కకపోవడానికి ప్రధాన కారణంగా చెప్పాలి.. ఇప్పటికే చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఐదు గురు కమ్మ సామజికవర్గం నేతలు ఉండటమే అందుకు కారణం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మంత్రులుగా నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్ లు కేబినెట్ లో ఉన్నారు. ఇందులో నలుగురు టీడీపీకి చెందిన వారు కాగా, ఒక్కరు జనసేనకు చెందిన వారు.ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిగినా చంద్రబాబును తప్పిస్తే మిగిలిన నలుగురిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు లేవనే చెప్పాలి. ఎందుకంటే వీరు యాక్టివ్ గా ఉండటంతో పాటు ప్రాంతాల వారీగా పట్టున్న నేతలు. రాయలసీమలో పయ్యావుల కేశవ్, గుంటూరు జిల్లాలో నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్, ప్రకాశం జిల్లా నుంచి గొట్టిపాటి రవికుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నలుగురిని తప్పించే అవకాశం లేకపోవడంతో గుంటూరు జిల్లా కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు ఇక మంత్రి పదవిపై ఆశ వదులకోవాల్సిందే. గుంటూరు జిల్లాలో సీనియర్ నేతలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి వాళ్లున్నారు. గుంటూరు జిల్లాలో ఇప్పటికే నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ ఉండటంతో మరొకరికి మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. అందుకే వీరిలో కొందరికి మాత్రం ఏదో ఒక కేబినెట్ ర్యాంక్ పదవి దక్కే అవకాశాలున్నాయంటున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు మాత్రం ఈ దఫా కేబినెట్ లో చోటు దక్కడం కష్టంగానే ఉంది. ఇక కృష్ణా జిల్లాలో కమ్మ సామాజిక వర్గం నేతలున్నప్పటికీ వారిలో పెద్దగా సీనియర్లు లేకపోవడం కొంత కలసివచ్చే అంశమే. గుడివాడ,గన్నవరం ఎమ్మెల్యేలు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారే. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఒకరకంగా సీనియర్ అనే చెప్పుకోవాలి. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక బీజేపీ నుంచి కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి కూడా ఆ సామాజికవర్గమే అయినా బీజేపీ కేంద్రనాయకత్వం విస్తరణలో వీరిద్దరికీ చోటు కల్పిస్తుందని చెప్పలేని పరిస్థితి. ఇందులో కామినేని సీనియర్. సుజనా చౌదరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు.

# విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ముసుగు తొలగలేదు?

### – పోరాటాలతో ప్లాంట్‌నుకాపాడుకోవాల్సిందే – సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రజా నీకం యావత్తు ముందుకు రావాలని కార్మిక సంఘాలు పిలుపుని చ్చాయి. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.న రసింగరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్,పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ యు.రామస్వామి విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్రైవేటీ-రణను ఆపలేదని గత ప్రభుత్వాన్ని ప్రజలు ఘోరంగా ఓడించారని పేర్కొన్నారు. ఎన్నికలముందు విశాఖ స్టీల్ ప్రైవేటీ-కరణ కానివ్వమని గట్టిగా హామీఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా కేంద్ర బిజెపి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ-కరణను సమర్థిస్తున్నదని మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 34 విభాగాలుగా చేసి ఆపరేషన్, మెయిం-టె-నెన్స్ మొత్తం పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆశక్తి గలవారు సెప్టెంబరు 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బిడ్‌లు ప్రకటించారని తెలిపారు. దీని వలన పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లతో సహా మొత్తం పనులన్నీ కొత్త కాంట్రాక్టర్లకు అప్పగిస్తారని తెలిపారు. స్థానికులుగా ఉన్నవాందరూ పూర్తిగా పనులు కోల్పోతారని, గాజువాక ప్రాంతం ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ సాయంతో కేంద్ర ప్రభుత్వం 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా తొలగించారు. రెండు దఫాలు వి.ఆర్.ఎస్ పేరుతో అత్యంత నైపుణ్యం కలిగిన ఆఫీసర్లు, కార్మికులను బయటకు గెంటివేస్తున్నారని ఆగ్రహించారు. గత ప్రభుత్వ కాలంలో కొత్తవారిని తీసుకోవాలని పోరాడామని, గత ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపలేక పోయిందని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం వున్న కార్మికులనే వేలాది మందిని తొలగించి ప్రైవేట్‌వారికి అప్పగించడానికి పూనుకుంటు-న్నదని పేర్కొన్నారు. కార్మికులపై పూర్తిగా నిర్బంధం ప్రయోగించడానికి యాజమాన్యానికి అవకాశం కల్పించిందని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వెల్లడిం చారు. విశాఖ స్టీల్‌లో తల తిప్పకుండా ఉండేవిధంగా ఎమర్జన్సీని సాగిస్తున్నదని, నిరాహారదీక్షా శిభిరాన్ని కూల్చివేసారని, నిరాహారదీ క్షలకు అనుమతించడం లేదని మండిపడ్డారు. కార్మికులను భయపెట్టి ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. ఇప్పటివరకు బిజెపి చేసిన తప్పుడు వాదనలను టిడిపి నాయకులు భుజానవేసుకొని అదే వాదనలు చేస్తున్నారని తెలిపారు.వాస్తవాలు కప్పిపుచ్చి బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇప్పుడున్న 300 మంది స్థానిక కాంట్రాక్టర్లను తొలగించి బయట వారిని రప్పించి ఆర్సీలార్ మిట్టల్‌కు అప్పగించడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. పల్లా శ్రీనివాస్ పదే పదే విశాఖ స్టీల్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్లపై తీవ్రంగా విరుచుకుపడ్డారని, 2వేల మంది పనిచేయని ట్రేడ్ యూనియన్ నాయకులున్నారని ఆరోపించారని మండిపడ్డారు. పనిచేయని కార్మికులు ఎవరున్నారో చూపించాలని సవాల్ చేశారు. కొంతమంది టియు నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలు అమ్ముకున్నారని పదే పదే ప్రకటిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఎసిబి అన్ని సంస్థలతో వెంటనే విచారణ జరిపించాల ని సవాలు విసిరారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్లు, కార్మికులు శ్రమతోనే స్టీల్ ఉత్పత్తి అవుతున్నదని, ప్రతి సంవత్సరం 50లక్షల టన్నులు ప్రాణాలను ఫణంగా పెట్టి కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. ఉత్పత్తి చేసే వారిపై హేళన చేయడం, కఠినంగా ఉంటామని హెచ్చరికలు చేయడానికి వీరికి ఏమి అధికారం ఉందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పటికీ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు, ఆఫీసర్లు కలిసి పోరాటాలు చేస్తున్నామని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటకమిటి ఆధ్వర్యంలో ఈ పోరాటం సాగుతున్నదని తెలిపారు. కేంద్రప్రభుత్వం విశాఖ స్టీల్‌ను ప్రవేట్ చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, విశాఖస్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు సమకూర్చడంలేదనివెల్లడించారు. విశాఖ స్టీల్‌ఎలాంట్ 30సంత్సరాల నుండి ఉత్పత్తి చేస్తున్నా సొంతగనులు ఇవ్వకుండా ఆర్సీలార్ మిట్టల్‌కు సొంతగనులు ఇవ్వాలనిటిడిపి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహించారు. టాటా, జిందాల్ స్టీల్‌లాంట్‌లు కూడా చేసిన ఒప్పందాలు విఫలమయ్యాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆర్సీలార్ మిట్టల్‌ను రంగంలోకి దించుతున్నారని ఆగ్రహించారు.

# సూర్యాపేటకు మహర్దశ..!




**నల్గొండ,తెలంగాణ దిశ :** ఏ పట్టణానికి అయినా..ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందంటే ఆ ప్రాంతంలో నివాసులకు ఎంతో సంతోషం కలుగుతుంది. అంతే కాకుండా.. ఆప్రాంత ప్రజలతో పాటు.. చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఆ రింగ్ రోడ్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అంతే కాకుండా.. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. ఇప్పటికే తెలంగాణలో హైదరాబాద్ చుట్టూ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తాజాగా సూర్యాపేట చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్లాన్ సిద్ధం చేశారు.తెలంగాణలో సూర్యాపేట పట్టణ అభివృద్ధికి సరికొత్త అడుగులు పడుతున్నాయి. 2045 వరకు పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఒక సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఇది సూర్యాపేట రూపురేఖలను సమూలంగా మార్చనుంది. గతంలో 1982 నాటి జనాభా ఆధారంగా రూపొందించిన పాత మాస్టర్ ప్లానే నేటికీ అమలవుతుండటంతో.. స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బఫర్, గ్రీన్ జోన్‌లలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త ప్రణాళికతో పట్టణ జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆశిస్తున్నారుమున్సిపల్ ప్లానింగ్ విభాగం రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం త్వరలోనే పరిశీలించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే 20 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. గతంలో సూర్యాపేట పట్టణం 24 చదరపు మైళ్ల మేర విస్తరించి ఉండగా.. కొత్త ప్రణాళిక ప్రకారం ఇది 93.48 చదరపు మైళ్లకు విస్తరించనుంది. దాదాపు 950 కిలోమీటర్ల రోడ్లతో పట్టణం అభివృద్ధి చెందుతుంది. 2018లో మున్సిపాలిటీలో కలిసిన దురాజ్‌పల్లి, కుడకుడ, కుసుమవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, రాయినిగూడెం వంటి ప్రాంతాలు కూడా ఈ కొత్త మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వస్తాయి.ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు.. రాబోయే 20 ఏళ్లలో పెరిగే అదనపు జనాభాను.. అలాగే ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికను రూపొందించారు. రోడ్లు, పార్కులు,వీధి దీపాలు, రవాణా వ్యవస్థ, డంపింగ్ యార్డులు, తాగునీటి వసతులు, ప్రజల మరుగుదొడ్లు, విద్య, వాణిజ్య సంస్థలు,కూడళ్లు, ఐటీ కేంద్రాలు, వైద్య కళాశాల, పర్యాటకం, పచ్చని ప్రాంతాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశారు.సూర్యాపేటకు ఒక ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు నుంచి బుర్కపేట తండా, కొత్త కలెక్టరేట్, దురాజ్‌పల్లి, కుసుమవారిగూడెం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. ముసాయిదాకు ఆమోదం లభించాక.. ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి తుది రూపు ఇవ్వనున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో సూర్యాపేట చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. దీంతో ఆ ప్రాంతాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చి.. స్థానికులకు ఆర్థికంగా మేలు జరుగనుంది.ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డు, శాంతినగర్, శబరినగర్, కొత్త బస్టాండ్ ఎదురు భాగం వంటి ప్రాంతాలు పారిశ్రామిక జోన్‌లో ఉన్నాయి. వీటితో పాటు సద్దుల చెరువు పక్కన ఉన్న కాలనీలు బఫర్ జోన్‌లో ఉండటంతో.. ఇక్కడ నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఇచ్చేది కాదు. దీంతో చాలామంది అనుమతులు లేకుండానే ఇళ్లను నిర్మించుకుంటున్నారు. దీనివల్ల మున్సిపాలిటీ ఏటా దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతోంది.

అయితే.. నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం.. ఈ ప్రాంతాలన్నీ నివాసిత జోన్లుగా మారను న్నాయి.ఎస్పీ ఆఫీస్ సమీపంలో ప్రజలఅవసరాల కోసం కొత్త ప్రతిపా దనలు చేశారు. దీనివల్ల ఈ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతు లు సులభంగా లభించడంతో పాటు, మున్సిపాలిటీకి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. మొత్తంగా..ఈ కొత్త మాస్టర్ ప్లాన్ సూర్యాపేటను ఒక ఆధునిక, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్ది.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.ఇదిలా ఉండగా.. ఇటీవల సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లకు ఆమోదం తెలిపింది రైల్వే శాఖ. ఒకటి శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ఉండగా.. ఇది సూర్యాపేట మీదుగా వెళ్లనుంది. మరొకటి..డోర్నకల్ నుంచి గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. వీటి నిర్మాణాలు కూడా పూర్తయితే.. సూర్యాపేట జిల్లా సమగ్రంగా అభివృద్ధిదిశలో దూసుకుపోనుంది.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

## భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి - కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఎగువన కురిసిన భారీ వర్షాలు,వస్తున్నవరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగావరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5అడుగులకు పెరిగింది.

ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9అడుగులకు చేరింది. 5గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7,10 గంటలకు 51.5, 11గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరువచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచ లం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరుజిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకురాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరినదిఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుం డటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్ఫ్లో5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్ఫ్లో 5,16,493 క్యూసె క్కులుగా ఉంది.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసా గర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్ఎలో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి.. 4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# బెంగళూరులో ఆపిల్ భారీ ప్రాజెక్ట్..!

బెంగళూరు: ఆపిల్, ప్రపంచంలోని అతిపెద్ద టెక్ దిగ్గజాల్లో ఒకటి, భారతదేశంలో ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. తాజాగా భారత మార్కెట్‌ను మరింత సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసింది. భారీగా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. బెంగళూరులో 2.7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త కార్యాలయ స్థలాన్ని పదేళ్ల లీజు ఒప్పందంతో సొంతం చేసుకుంది. ఈఒప్పందం విలువ విలేవే రూ.1,000 కోట్లకు పైగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ కార్యాలయం తొమ్మిది అంతస్తుల్లో విస్తరించి ఉండి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను కలిగి ఉంది. నెలకు రూ.6 కోట్ల రెంట్‌తో, ఇది భారతదేశంలో అతిపెద్ద కార్యాలయ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఈ లీజు ఒప్పందం ఆపిల్ భారత్‌పై దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తుంది. 2.7 లక్షల చదరపు అడుగుల స్థలం కోసం రూ. 1,000 కోట్ల విలువైన పదేళ్ల ఒప్పందం అనేది ఒక సాధారణ రియల్ ఎస్టేట్ ఒప్పందం కాదు. నెలవారీ రూ. 6 కోట్ల రెంట్, సంవత్సరానికి నిర్దిష్ట శాతం పెరుగుదలతో, ఈ ఒప్పందం ఆర్థిక దృష్ట్యా భారీగా ఉందని చెప్పవచ్చు.ఈ కొత్త కార్యాలయం ఆపిల్ యొక్క ఇంజనీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్‌డీ), సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాలకు స్థలం కల్పిస్తుంది.

బెంగళూరు, భారతదేశ టెక్ రాజధానిగా పిలవబడే నగరం, దాని నైపుణ్యం కలిగిన టెక్ ప్రొఫెషనల్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం వల్ల ఆపిల్ ఈ నగరాన్ని ఎంచుకుంది.

ఈ కార్యాలయం ఆపిల్ ఉత్పత్తుల అభివృద్ధి, ముఖ్యంగా ఐఫోన్, ఇతర టెక్ సొల్యూషన్స్‌కు సంబంధించిన పరిశోధనలను మరింత వేగవంతం చేస్తుంది. ఇది స్థానిక ఉద్యోగులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, దీనివల్ల బెంగళూరు, భారతదేశంలోని టెక్ రంగం మరింత బలోపేతమవుతుంది.ఆపిల్ ఇప్పటికే భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా, ఆపిల్ తన ఉత్పాదన, ఎగుమతి సామర్థ్యాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని తయారీ కేంద్రాల నుంచి ఐఫోన్‌లను ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేయడం ద్వారా, ఆపిల్ భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తోంది.

ఈ కార్యాలయం ద్వారా స్థానిక ఉత్పాదన, ఆవిష్కరణలు, ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పరిశ్రమ నిపుణులు

మాత్రమే కాక, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఒక వరంగా ఉంటుంది. కొత్త కార్యాలయం వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, ముఖ్యంగా టెక్, ఇంజనీరింగ్, ఆర్అండ్‌డీ రంగాల్లో నైపుణ్యం కలిగిన యువతకు. ఇది స్థానిక వ్యాపారాలకు, సర్వీస్ ప్రొవైడర్లకు, సప్లై చైన్‌లకు కూడా పరోక్షంగా లాభం చేకూరుస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి మరింత ఊతం ఇస్తుంది.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి



**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :** జిల్లాకలెక్టర్ జితేష్ వి.పాటిల్ మణుగూరులోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చే శారు. కలెక్టర్ తరగతి గదులు,భోజనశాల, వసతిగృహాలు,పాఠశా లపరిసరాల నుసమగ్రం గాపరిశీలించారు.హాస్టల్ తనిఖీ సమయం లో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత,త్రాగునీరు, మంచం,దుప్పట్లు,స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని కలెక్టర్ సూచించారు. తరగతి గదులను సందర్శిం చిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.

భోజనశాల పరిశీలనలో,ఆహార పదార్థాల నిల్వ, వంటశాశుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యతు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతరపర్యవేక్షణ చేపట్టాలి అనిఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందరూ విధిగా చేసుకోవాలి

### డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు




**జమ్మికుంట,తెలంగాణ దిశ :** జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని ఎంప్లాయిస్ కాలనీ, కృష్ణ కాలనీ, కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది

బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని హుజురాబాద్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ,డాక్టర్ చందు, సందర్శించారు, ఈ సం దర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,

డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ హెడ్యుకేటర్, మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి, దేవేందర్ రెడ్డి, ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు

### – జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్


**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** జిల్లా ఆసుపత్రిలో రోగులకు మె రుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, బెడ్ లేకపోయినా ఏ రోగిని వెనక్కి పంపడం లేదని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. పెద్దపెల్లి జిల్లా వైద్యశాఖ అస్తవ్యస్తంగా ఉందని, ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్స్ లేక నవారు మంచాలపై వైద్యం అందిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో, వార్తా పత్రికల లో వ్యతిరేక వార్తలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో ఆయన మీడియా ద్వారా పలు అంశాలు వివరించారు.

ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్న కారణంగా మాతా శిశు కేంద్రంలోని అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, స్థల సమస్యల ఉన్న ఆసుపత్రికి వచ్చే రోగులను వెనక్కి పంపకుండా వైద్యం అందిస్తున్నామని, బెడ్లు నిండినా కూడా తర్వాత వచ్చే పేషెంట్లను వెనక్కి పంపకుండా నవారు మంచాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అవసరం మేరకు మందులు సమకూర్చుకున్నామని అన్ని రక్త పరీక్షలు హాస్పిటల్ లో నే అవుతాయని తెలిపారు.

ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత స్థల సమస్య తగ్గుతుందని సామర్థ్యానికి మించి పని చేస్తున్న సిబ్బందిని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ విషయంలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆసుపత్రీ సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని ఆయన కోరారు.

# బ్రిటిషోళ్లను హడలెత్తించిన విప్లవవీరుడు రాజ్ గురు



బ్రిటిషోల్లను హడలెత్తించిన విప్లవవీరుడు కామ్రేడ్ శివరాం రాజ్ గురు.. ఆయన మహారాష్ట్ర పూణే దగ్గరలోని కేడు గ్రామంలో పార్వతి దేవి హరి నారాయణ రాజు గురు దంపతులకు 1908 బ్రాహ్మణ కుటుంబం లో జన్మించిన విప్లవ కిశోరం. కామ్రేడ్ శివ రామ్ రాజగురు చిన్నప్ప టి నుంచే జాతీయ భావాలతో పెరిగారు. రాజ్ గురు స్వాతంత్ర పోరాటం వైపు పయనించాడు. 1928 ఫిబ్రవరిలో భారతదేశ పర్యటనకు వచ్చినటువంటి సైమన్ కమిషన్ గోబ్యాక్ అంటూ జరిగిన పోరాటానికి నాయకత్వం వహించిన లాలాలజపతిరాయ్ పోలీసులు లాఠీఛార్జి కిరాతకంగా హత్య చేశారు. సైమన్ కమిషన్ లో ఒక భారతదేశ సభ్యులు కూడా లేకపోవడం భారతీయుల్లో మరింతగా ఆవేశం వచ్చింది. లాలాలజపతిరాయ్ మృతిపట్ల భారతదేశంలో యువత లో తీవ్రమైన వ్యతిరేకత రావడం బ్రిటిష్ పాలనను ఎలాగైనా తరిమికొట్టాలని లక్ష్యంతో సాగారు. చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ సంస్థ ఆధ్వర్యంలో దేశంలోనే యువతలో చైతన్యం చేస్తూ భారత స్వాతంత్ర పోరాటంలో యువతను భాగస్వామ్యం చేయడం కోసం కీలకమైన కృషి చేయడం జరిగింది. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని లక్ష్యంతో జరుగుతున్న పోరాటంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో రాజ్ గురు కూడా సభ్యులుగా చేరారు. లాలాలజపతిరాయ్ లాఠీఛార్జ్ చేసిన అధికారిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో భగత్ సింగ్, రాజ్ గురు ఇతరులు కలిసి పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వస్తున్నటువంటి జాన్ సాండర్స్ అనే బ్రిటిష్ అధికారి ని కాల్చి చంపడం జరిగింది. కొద్దికాలం పాటు అజ్ఞాత వాసం లో ఉంటూ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించేందుకు దేశవ్యాప్తంగా హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ పనిచేసింది. ఢిల్లీలో జరిగిన అసెంబ్లీలో బాంబు వేసి భగత్ సింగ్ స్వచ్ఛందంగా లొంగిపోవడంతో వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొద్దికాలం తరువాత ఈ కేసులో ప్రమేయం ఉందని అనుమానించిన పోలీసులు అధికారులు రాజ్ గురును కూడా అరెస్ట్ చేయడం జరిగింది. సాండర్స్ హత్య కేసులో భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురు ఉరి తీయాలని తీర్పు ఇవ్వడం జరిగింది. 1931 మార్చి 23 వ తేదీన లాహెూర్ జైల్లో విప్లవ కిశోరాలను ఉరి తీయడం జరిగింది.ఇంక్విలాబ్ జిందాబాద్ బ్రిటిష్ వలస పాలన మాకొద్దు అంటూ స్వాతంత్ర్యమే మా జన్మహక్కని నినాదాలు చేస్తూ వీర మరణం పొందారు. ఉరితీసిన నాటికి భగత్ సింగ్,సుఖదేవ్ ల వయస్సు 23 సంవత్సరాలు అయితే రాజుగురు వయస్సు 22 సంవత్సరాలే దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం వీర మరణం పొందిన వంటి వీరుల త్యాగాలు మరువలేనివి.

# సినిమా..





## అఖండ 2 సినిమాపై హ్యూజ్ బజ్..!

నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న అఖండ 2 సినిమా అసలైతే సెప్టెంబర్ 25న రిలీజ్ లాక్ చేసుకున్నారు. టీజర్‌తోనే సినిమాపై హ్యూజ్ బజ్ ఏర్పడేలా చేశారు మేకర్స్. సినిమాలో బాలయ్య మాస్ విధ్వంసంతో రికార్డులచెడుగుడు ఆడేస్తాడని అంటున్నారు. సం యుక్త మీనన్, ప్రగ్యా జైశ్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్న అఖండ 2కి మరోసారి థమన్ తన మాస్ డ్యూటీ చేస్తున్నాడట. అఖండ 2 సినిమాను దసరాకి రిలీజ్ ఫిక్స్ అనుకున్నా రు. కానీ సినిమా పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేసే క్రమంలో వి.ఎఫ్. ఎక్స్ వర్క్ ఇంకాస్త బాగా చేయాలని ఆలోచిస్తున్నారట. అందుకే హర్రి బర్రి అన్నట్టు కాకుండా సినిమాను అనుకున్న విధంగా అవుట్ పుట్ వచ్చే వరకు చేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలో అనుకున్న సెప్టెంబర్ 25 రిలీజ్ డేట్ కూడా మారే అవకాశాలు ఉన్నాయట. ఐతే అఫీషియల్ గా చిత్ర యూనిట్ ఆ విషయాన్ని అనౌన్స్ చేయలేదు. ఐతే దసరా కి అదే సెప్టెంబర్ 25కి ఆల్రెడీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా రిలీజ్ ఫిక్స్ చేశారు.

ఓజీ సినిమాను సుజిత్ డైరెక్ట్ చేస్తున్నాడు. దానయ్య డివివి భారీ బడ్జెట్ తో ఈ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. రీసెంట్ గా జరిగిన వీరమల్లు ఈవెంట్ లో కూడా ఓజీఓజీ అనే కేకలు వేశారు. అఖండ2 వస్తుందో లేదోఅన్నది తెలియ దు కానీ ఓజీ మాత్రం తప్పనిసరిగా సెప్టెంబర్ 25 వచ్చి తీరుతుంది. అఖండ 2 రిలీజ్ డేట్ పై కన్ ఫ్యూజన్ ఇంకా కొనసాగుతూనే ఉంది. బోయపాటి శ్రీను ఈ సినిమా మీద స్పెషల్ ఫోకస్ తో పనిచేస్తు న్నారని తెలుస్తుంది.

రిలీజ్ డేట్‌ముఖ్యం కాదుసినిమా ఆడియన్స్ ని అలరించేలా చేయడం ముఖ్యం. అందుకే అఖండ2 రిలీజ్ పై ఇంకా స్పష్టత తీసుకోలేదు. ఒకవేళ అఖండ 2 దసరా రేసు నుంచి తప్పుకుంటే మాత్రం పవర్ స్టార్ ఓజీకి కలిసి వచ్చినట్టే. ఐతే దసరాకి అఖండ 2 మిస్ అయితే తమిళ సినిమాలు ఏవైనా వచ్చే ఛాన్స్ ఉంది.

## మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసా గుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చి త్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుం టూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకు న్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ట్రెడిషనల్ లుక్స్‌లో కృతి

లేటెస్ట్ గా కృతిశెట్టి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఫ్రెష్ బ్రీజ్‌లా కనిపిస్తున్నాయి. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన మార్క్ వేసుకుంటున్న కృతి, లైట్ బ్లూ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో సింప్లిసిటీకి సెన్సిబిలిటీని జోడించి, స్టన్నింగ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె వేసుకున్న బ్యూటిఫుల్ జ్యువెలరీ, క్లోజ్ అప్ కెప్చర్స్ లో ఎక్స్‌ప్రెషన్స్‌ను ఎలివేట్ చేస్తూ, ఆమె నేచురల్ గ్లో, క్యూట్ స్టైల్ కి మిలియన్ డాలర్ అటిట్యూడ్ జతయ్యింది. ఫోటోలలో కృతి ఒకసారి మాయాజాలంలా చూస్తే, ఇంకోసారి మనసుకు హత్తుకునేలా స్టైలిస్తూ చూపించింది. ట్రెడిషనల్ దుస్తుల్లోనూ ఎంతగా స్టైలిష్ గా కనిపించొచ్చో, ప్రూవ్ చేసింది. కళ్లలో ఉన్న ఎమోషన్, ముఖంలో కనిపించే ఫ్రెష్‌నెస్ ఆమె ఫోటోలకు స్పెషల్ ఫీల్ తీసుకొచ్చింది. జువెలరీ, మేకప్, హెయిర్ స్టైల్ అన్నింటిలోనూ ఒక సాఫ్ట్ టచ్ కనిపిస్తోంది. ఫోటో గ్రఫీ, స్టైలింగ్ పరంగా కూడా ఆమె టీమ్ హైలెట్ అయింది. కృతిశెట్టి కెరీర్ విషయానికి వస్తే, ఆమె 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శ్యామ్ సింగారాయ్', 'బంగార్రాజు', 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' లాంటి సినిమాల్లో నటించి, యూత్ ఆడియన్స్‌కు చేరువ అయింది. హిట్ ఆఫర్లతో పాటు, వరుసగా స్టార్ హీరోలతో కూడా అవకాశం అందుకుంటోంది. కానీ ఇటీవల వచ్చిన కొన్ని చిత్రాలు మిక్స్‌డ్ టాక్ రావడంతో,ఆమెకు హిట్ సినిమాఅవసరం అయినపరిస్థితి కనిపిస్తోం ది. ఇటీవలే మోడ్రన్ గ్లామర్ ఫోటోషూట్‌లు షేర్ చేస్తూ, యువతను, ఫ్యాషన్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది కృతి. రొటీన్ స్టైలింగ్‌కు భిన్నంగా, ట్రెడిషనల్ వేర్‌లో కూడా తనదైన మార్క్ చూపిస్తోంది. ఫ్యాన్స్ కామెంట్స్‌లో ఆమె న్యాచురల్ బ్యూటీని, నవ్వును ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు. ఇక అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో పాటు ఇలాంటి యునిక్ ఫోటోషూట్లతో కృతిశెట్టి తన మార్క్‌ను మరింత బలపర్చేందుకు ప్రయత్నిస్తోంది.



## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్ బ్లాస్ట్



టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది. ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. "నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు. అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విష యానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్‌సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువ చ్చింది. ఆ షో ద్వారా ఆమె మాస్ ఆడియెన్స్‌లో తన ప్రత్యేకతను చూపించింది. ఆ తర్వాత కొన్ని స్పెషల్ షోలు, ఈవెంట్ హోస్టింగ్, గ్లామర్ ఫోటోషూట్లతో తనదైన గుర్తింపును క్రియేట్ చేసుకుంది. అషు రెడ్డి స్పష్టంగా తెలుసుకొని ప్రయాణిస్తున్న విషయమేమిటంటే గ్లామర్ ద్వారా క్రేజ్ తెచ్చుకుంటే దానిని మెయింటైన్ చేయడమే అసలైన ఆర్ట్. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ చూస్తేనే తెలుస్తుంది.. ప్రతీ ఫోటోలో ఓ థీమ్‌ఉంటుంది, ఒక ఫీల్ ఉంటుంది. ముఖ్యంగా స్టైలింగ్, మేకప్, పోజింగ్, డ్రెస్సింగ్ డిజైన్ అన్నిటిలోనూ ఎంతో కేర్ తీసుకుంటుంది. మొత్తానికి, అషు రెడ్డి ఈ తాజా గ్లామర్ ఫోటోషూ ట్‌తో మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది.

## నయన్ అతనికి ఇంప్రెస్..!

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో మెగా మూవీకి సైన్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి 157 సినిమాలో చిరంజీవి సరసన నటిస్తుంది నయనతార. ఆల్రెడీ ఈ ఇద్దరు సైరా నరసింహారెడ్డి సినిమాలో కలిసి జత కట్టారు. ఆ తర్వాత మళ్లీ అనిల్ రావిపూడి సినిమాకు పనిచేస్తున్నారు. ఐతే పెళ్లి తర్వాత నయనతార చాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తుంది. ఇతర భాషల సినిమాలైతే మాక్సిమం కాదనేస్తుంది. కానీ చిరుతో సినిమా అది కూడా అనిల్ డైరెక్షన్ లో అనేసరికి ఆసక్తి చూపించింది. అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ఎంట్రీ తోనే నయనతార ఒక క్రేజీ వీడియోతో హాయ్ చెప్పింది. ఇక సినిమాలో ఆమె రోల్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. సినిమాలో చిరంజీవి పి.ఈ.టి మాస్టర్ గా కనిపిస్తాడట. నయన్ పాత్ర గురించి డీటైల్స్ బయటకు రాలేదు. ఐతే అనిల్ వర్కింగ్ స్టైల్ కి నయనతార ఫిదా అయ్యిందని టాక్. ఎందుకంటే అసలేమాత్రం మిస్ యూజ్ లేకుండా స్టార్ డేట్స్ ని వాడుతున్నాడట అనిల్ రావిపూడి. అందుకే నయనతారకి కూడా అతను బాగా నచ్చేశాడట. అనిల్ రావిపూడితో పనిచేసిన ఎవరైనా ఈ మాటే చెబుతారు. నయనతార తెలుగు సినిమా చేయాలనుకోవడమే షాకింగ్ థింగ్ అయితే.. సినిమా అనుకున్న విధంగా చక చకా కానివ్వడం చూసి ఆమె సర్ ప్రైజ్ అవుతుందట. స్టార్స్ ని డేట్స్ అడిగి.. దానికి ఒకటి రెండు రోజులు అదనంగా తీసుకునే డైరెక్టర్స్ ని చూశాం కానీ అనిల్ ఇచ్చిన స్టార్ డేట్స్ కి రెండు రోజుల ముందే షెడ్యూల్ పూర్తి చేస్తాడట. అందుకే అతని గురించి అందరు పాజిటివ్ గా చెప్పుకుంటున్నారు. నయనతార కూడా ఇంప్రెస్ అయ్యింది అంటే ఆమెను మళ్లీ మళ్లీ తన సినిమాల్లో తీసుకునే ఛాన్స్ ఉంటుంది.




Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215